క్లుప్తంగా

నేడు ప్రచార రోడ్ షో

ఏర్పేడు: మండలంలో సోమవారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఎన్నికల ప్రచార రోడ్‌షో జరుగుతుందని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 7.30 గంటలకు ఆమందూరు నుంచి ఏర్పేడు, సీతారాంపేట, అంజిమేడు, ఇసుకతాగేలి, పాతవీరాపురం, మాధవమాల, కొత్తవీరాపురం, మోదుగులపాలెం, కోబాక, బండారుపల్లి, మన్నసముద్రం, చిందేపల్లి వరకు రోడ్‌షో జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు విజయవంతం చేయాలని కోరారు.

నూకతోటి రాజేష్ ప్రచారం

నారాయణవనం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ సోమవారం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ సారకాయలు తెలిపారు. ఉదయం 7 గంటలకు వెంకటకృష్ణాపాళెంలో ప్రారంభమయ్యే ఎన్నికల ప్రచారం నారాయణవనం వీవర్స్ కాలనీ, కీళగరం, బొప్పరాజుపాళెం, కసిమిట్ట ఎస్టీ కాలనీ, కొండలచెరువు పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేయాలని సారకాయలు కోరారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

సత్యవేడులో 57.2 శాతం నమోదు



ఎంపీడీఓ కార్యాలయం వద్ద పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు క్యూలో ఉద్యోగులు

సత్యవేడు: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆదివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఏడు మండలాలకు చెందిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గ పరిధిలో 1,366 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు ఉండగా ఆదివారం 779 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. దీంతో తొలిరోజు 57.2శాతం పోలింగ్ నమోదైంది. కాగా నియోజకవర్గ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు చేశామని డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

ఓటరు స్లిప్‌ల పంపిణీ



బీఎన్‌కండ్రిగ: ఓటరు స్లిప్‌లు పంపిణీ చేస్తున్న బీఎల్‌ఓ ప్రసాద్

బుచ్చినాయుడుకండ్రిగ: సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు ఓటు వేయడానికి అనువుగా ఓటర్ స్లిప్‌లను ఆదివారం బుచ్చినాయుడుకండ్రిగ బీఎల్‌ఓ ప్రసాద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13 వ తేదీన ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలు జరుగుతాయని, ఓటు వేయటానికి బుచ్చినాయుడు కండ్రిగలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లోని మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. ఓటరు లిస్టుల ప్రకారం ఓటర్లకు స్లిప్‌లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఓటు వేయడానికి పోలింగ్ బూత్‌కు తప్పనిసరిగా ఈ స్లిప్‌లను తీసుకెళ్లాలని బీఎల్‌ఓ పేర్కొన్నారు.

ఉచితంగా పాదరక్షల పంపిణీ



పాదరక్షలు పంపిణీ చేస్తున్న దాతలు

శ్రీకాళహస్తి: పట్టణంలోని స్వర్ణముఖినది రామసేతు వంతెన వద్ద ఆదివారం యంగ్ ఎంప్లాయీస్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా పాదరక్షలను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ పరిసర ప్రాంతాల నుంచి పేదలు నిత్యం వస్తుంటారని ఈ నేపథ్యంలో వేసవి కారణంగా 350 పాదరక్షలను పంపిణీ చేసినట్లు తెలిపారు. హేమకుమార్, ముఖేష్, మునస్వామి, సురేష్, చంద్ర, పురంధర్, ప్రదీప్ పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.1.11లక్షల విరాళం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ నిత్యాన్నదాన పథకానికి పట్టణంలోని బంగారమ్మకాలనీకి చెందిన ఒరుగు దయాసాగర్‌రెడ్డి, మధుమతి దంపతులు, డాక్టర్ సూరితేజరెడ్డి, మౌనికరెడ్డి పేరిట రూ.1.11లక్షల విరాళం అందజేశారు. ఆలయ అధికారులు వీరికి స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో వేదపండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు సతీష్‌మాలిక, నాగభూషణం నాయక్, రవి పాల్గొన్నారు.

నేను లోకల్.. మీసేవకుడిని

- బొజ్జల సుధీర్‌రెడ్డి నాన్‌లోకల్
- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



పల్లంపేటలో బియ్యపు మధుసూదన్‌రెడ్డికి మంగళహారతులు పడుతున్న మహిళలు



పల్లంపేటలో మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

ఏర్పేడు: నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్న తను లోకల్ అని, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి నాన్‌లోకల్ అని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పల్లంపేట నుంచి పల్లంగొల్లపల్లి, పల్లం, చింతలపాలెం, వెంకటాపాలెం, బండివానిపల్లి, పరమాలపల్లి, మల్లంపల్లి, రాజులపాలెం, పంగూరు, పాగాలి, కుమ్మరికండ్రిగ, కాట్రకాయలగుంట, శివగిరిపల్లి, జంగాలపల్లి, కృష్ణంపల్లి, దుర్గిపేరి, నాగంపల్లి, నచ్చనేరి వరకు ఎన్నికల ప్రచార రోడ్డు షో జరిగింది. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఎన్నికల ప్రచార రోడ్డు షోకు జననీరాజనం పలికారు. ప్రతి గ్రామంలో ఎమ్మెల్యేకు గజమాలలు, శాలువలతో సన్మానించి మంగళ హారతులతో ప్రజలు గుమ్మడి కాయలతో దిష్టి తీసి పూల వర్షం కురిపించి ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగనన్న పాలన దేశానికే ఆదర్శమన్నారు. తను పేదల కన్నీళ్లు తుడిచేందుకు ప్రజలకు అందుబాటులో ఉన్నానని, ప్రత్యర్థి సుధీర్‌రెడ్డి యాక్షన్ చేసేందుకు ఉన్నట్లు చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ సీఎంగా వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రెండు నెలలుగా చంద్రబాబు నాయుడు నగదు కోసం ఎన్నో కష్టాలు పడుతున్నట్లు వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధి, వలంటీర్లు మళ్లీ రావాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు సార్లు బటన్ నొక్కి శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా తనను, తిరుపతి ఎంపీగా డాక్టర్ మద్దిల గురుమూర్తిని గెలిపించాలని ఆయన కోరారు. వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌ఛార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, ఎంపీపీ గీత, వైస్ ఎంపీపీలు జనార్దన్‌రెడ్డి, శ్రీనివాసులు, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, పార్టీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శివయ్య, సర్పంచ్‌లు మోహన్‌రెడ్డి, గోపాలయ్య, బాలప్రసాద్ యాదవ్, నారాయణ, రాజ్యలక్ష్మి, వీరరాఘవరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్దన్ యాదవ్, నాగార్జునరెడ్డి, నేతలు లోకనాథరెడ్డి, పరమాల చంద్రశేఖర్, వెంకటకృష్ణారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, పత్రా సిద్దయ్య, గురునాథం, కేశవులురెడ్డి, రాంబత్తెయ్య, రాజులపాలెం రమేష్, మునికృష్ణారెడ్డి, జీపీ యాదవ్, తోకల సుబ్రమణ్యం పాల్గొన్నారు.

మళ్లీ జగనన్ననే సీఎం చేసుకుందాం



సత్యవేడు: ఇరుగుళంలో సంక్షేమ పథకాల కరపత్రాలను చూపుతున్న నూకతోటి రాజేష్

సత్యవేడు: ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి, మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకుందామని సత్యవేడు నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని ఇరుగుళం, గొల్లపాళెంలో స్థానిక నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఇరుగళంలో మహిళలు, పార్టీ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. పంచాయతీలో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నూకతోటి రాజేష్ మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో చంద్రబాబు ఇదే కూటమితో 650 పైగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. ఈ ఎన్నికల్లో కూడా చంద్రబాబు ప్రజలను మరోసారి మోసం చేయడానికి అమలు సాధ్యం కాని మోసపూరిత హామీలు ఇస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎంగా గెలిపించాలన్నారు.

సంక్షేమ పథకాలు ఆపే కుట్ర

గొల్లపాళెంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నూకతోటి రాజేష్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో అప్రమత్తంగా ఉండకపోతే ఈ రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసే శక్తులు అధికారంలోకి వచ్చే ప్రమాదం ఉందని, ఇప్పటికే సంక్షేమ పథకాలన్నీ ఆపేసే ఎత్తుగడలో టీడీపీ ఉందని నూకతోటి రాజేష్ అన్నారు. ఎంపీపీ వి.ప్రతిమ, మండల కన్వీనర్ కే. సుశీల్ కుమార్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కేవీ నిరంజన్ రెడ్డి, సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, జిల్లా మహిళా సభ్యులు మస్తానీ, సీనియర్ నాయకులు రఘుపతి రెడ్డి, సర్పంచులు శేఖర్, రూబెన్, రవిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శెల్వి, రమణ, సీవీ రమణయ్య, వీడీ శరవణన్, కే.బాలయ్య, పునిదకుమార్, యూత్ వింగ్ నియోజకవర్గ అధ్యక్షుడు ఈ. గోవిందస్వామి, యువజన విభాగం మండల అధ్యక్షుడు వంశీకృష్ణ, శశికిరణ్, శ్రీధర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ బి. సురేంద్రరెడ్డి, డీఎం కరుణాకర్ రెడ్డి, బూత్ కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, ఎంపీ. రవి, సోమశేఖర్, బాబురెడ్డి, హరినాథ్‌రెడ్డి, పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

బుచ్చినాయుడుకండ్రిగ: వైఎస్సార్‌సీపీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్, తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి మద్దిల గురుమూర్తిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నేతలు ఆదివారం ప్రచారం చేశారు. గాజులపెళ్లూరు, వీఎస్‌పురం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి జగన్ కోసం సిద్ధం కరపత్రాలను పంపిణీ చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బాబురెడ్డి, సర్పంచ్‌లు గంగయ్య, సిద్దమ్మ, భాస్కర్‌రెడ్డి, పాల్గొన్నారు.



పిచ్చాటూరు: మండలం ముడియూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న నూకతోటి రాజేష్



బుచ్చినాయుడుకండ్రిగ: గాజులపెళ్లూరులో..

అవకాశమివ్వండి.. అందుబాటులో ఉంటా

పిచ్చాటూరు: తనకు ఒక అవకామివ్వాలని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటు ఉంటానని నూకతోటి రాజేష్ అన్నారు. ఆయన ముడియూరు, రెప్పాలపట్టు, అడవికండ్రిగ, రామగిరి, రజానగరం, రామాపురం, చెంచురాజు కండ్రిగ గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ వారంలో జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి తనను, ఎంపీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. తనని గెలిపిస్తే సత్యవేడు నియోజకవర్గాన్ని సీఎం జగనన్న సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చే మేనిఫెస్టో మేరకు ప్రతి ఒక్క హామీని అమలు చేసే వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. చంద్రబాబు అలవికాని వాగ్దానాలు చేసి చివరికి మేనిఫెస్టోను వెబ్‌సైట్‌లో కూడా ఎత్తేసే మోసగాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి చైతన్య భాను, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బొర్రా మాధవి, పార్టీ మండల అధ్యక్షుడు చలపతిరాజు, సింగిల్ విండో చైర్మన్ కేటీ హరిశ్చంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాలపద్మనాభం, సర్పంచ్‌లు భూపతి, కిరణ్‌కుమార్, సతీష్, వైఎస్సార్ టీయూసీ చైర్మన్ మునిరాజ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వేలు, శోభన్, విజయమ్మ, రమేష్ రాజు, నాయకులు ప్రతాప్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, శంకర్ రెడ్డి, మణిరెడ్డి, గజేంద్ర, సుబ్రమణ్యం, మోహన్, పాండియన్, గోవిందన్ పాల్గొన్నారు.

పోలైన 1,606 పోస్టల్ బ్యాలెట్లు



పోలీంగ్ కేంద్రం వద్ద ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



పోలింగ్ కేంద్రం వద్ద ఎంపీ గురుమూర్తి, పవిత్రారెడ్డి

శ్రీకాళహస్తి: పట్టణంలోని స్కిట్ కళాశాలలో ఆదివారం జరిగిన పోస్టల్ బ్యాలెట్‌లో 3,021 ఓట్లకుగాను 1,601 పోలైనట్లు ఆర్వో రవిశంకర్‌రెడ్డి తెలిపారు. 7వ తేదీ సాయంత్రం వరకు ఓటు హక్కు వినియోగించుకోచ్చన్నారు. ఒకవేళ దరఖాస్తు చేసుకోనివారు 7వ తేదీ విధుల కేటాయింపు పత్రం తీసుకుని వెళితే అనుమతిస్తామన్నారు. పోలింగ్ బూత్‌లను ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, ఎంపీ గురుమూర్తి సందర్శించారు.

ఉద్యోగులు మావైపే..బియ్యపు మధుసూదన్‌రెడ్డి

చంద్రబాబునాయుడు ప్రభుత్వ ఉద్యోగులను అనేక ఇబ్బందులకు గురిచేశాడని అతని మాయ మాటలు నమ్మడానికి ప్రభుత్వ ఉద్యోగులు సిద్ధంగా లేరని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు మాయమాటలు నమ్మితే వారు చాలా ఇబ్బందులు ఇబ్బందులు పడతారని తెలిపారు.

చంద్రబాబు నైజం ఉద్యోగులకు తెలుసు.. ఎంపీ గురుమూర్తి

ప్రభుత్వ ఉద్యోగులను చంద్రబాబు నైజం ఏంటో తెలుసన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉద్యోగులకు నరకం చూపించారని, కరోనా లేకుంటే జగనన్న ప్రభుత్వ ఉద్యోగులకు అన్ని విధాలుగా ఆదుకునేవారని వారికే తెలుసన్నారు. మరో అవకాశం జగనన్నకు ఇస్తారన్నారు.

వైభవంగా ప్రదోష పూజలు



నందీశ్వరుడికి అభిషేకం చేస్తున్న అర్చకులు

నాగలాపురం: మండలంలోని సురుటుపల్లిలోని పల్లికొండేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ప్రదోష పూజలు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తుల ఓం నమశ్శివాయ నామస్మరణలతో ఆలయం మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేశన్ గురుక్కల్, సతీష్ శర్మ, గణేష్ శర్మ, ఆలయంలోని నందీశ్వర స్వామికి, వాల్మీకేశ్వర స్వామికి ఏక కాలంలో పుజలు చేశారు. ఈ కార్యక్రమాలకు చెన్నైకి చెందిన సుందర్ రామన్ కుమార్, వారి కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. వారికి ఆలయ మర్యాదలతో దర్శన ఏర్పాట్లు చేసి, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీరెడ్డి, కార్యనిర్వాహణ అధికారి కె.రామచంద్రారెడ్డి, పాలక మండలి సభ్యులు ఆనందయ్య, ఆలయ సిబ్బంది శరవణ, పరంధామరెడ్డి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం వద్ద వసతుల కొరత

సత్యవేడు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో ప్రభుత్వ ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు అవస్థలు పడ్డారు. ఏడు మండలాల పరిధిలో 1,366 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు ఉన్నారు. ఓటు వేసేందుకు 12 గంటల సమయంలో అధికంగా ఓటర్లు రావడంతో గంటల తరబడి పోలింగ్ కేంద్రంలో వేచి ఉండలేక అవస్థలు పడ్డారు. నీటి వసతి సక్రమంగా లేదంటూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. హెల్ప్‌డెస్క్ లేకపోవడంతో ఓటర్లు ఇబ్బందులు పడ్డారు.

తండ్రి గెలుపు కోసం..



ప్రచారం చేస్తున్న పవిత్రారెడ్డి



- నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం
- బియ్యపు పవిత్రారెడ్డి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మరోసారి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డిని గెలిపించుకుని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని ఆయన కుమార్తె పవిత్రారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 15వ వార్డులో ఆమె ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్రంలో పేదప్రజలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కూటమి నాయకులు వచ్చి ప్రజలపై కపట ప్రేమ చూపుతున్నారన్నారని వారిని నమ్మవద్దన్నారు. నేతలు పగడాల రాజు, సిరాజ్‌బాషా, ఫజల్, నాగరాజు, చాన్‌బాషా, చంద్రశేకర్, బాబు, షర్మిలాటాగూర్, సాగీరాబీ, ఫిరోజ్‌బాషా, శివయ్య, మునీర్, మురళియాదవ్, పంతులు, చంద్ర, శివయాదవ్, దీపిక, జయశ్రీ, ప్రమీల, మస్తాని, శంకర్, గరికపాటి చంద్ర పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి జగనన్న



కుమ్మరపల్లిలో డాక్టర్ సిపాయి ప్రచారం

- ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం

రేణిగుంట: బడుగు, బలహీన వర్గాల ప్రజల సర్వతోముఖాభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని ఎమ్మెల్సీ సభ్యుడు డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. రేణిగుంట మండలం ఆర్.మల్లవరం పంచాయతీ కుమ్మరపల్లిలో ఆయన ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదనరెడ్డిని, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. హరిపురుషోత్తంరెడ్డి, న్యాయవాది తిరుమలరెడ్డి, డాక్టర్ బాబు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి మళ్లీ పట్టం కట్టండి

ఏర్పేడు: చంద్రబాబు నాయుడు చెప్పే అబద్ధాలను ఓటర్లు నమ్మేస్థితిలో లేరని ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. ఆదివారం కృష్ణంపల్లి, ఎస్సీ కాలనీలో ఆయన వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, సర్పంచ్ రాజ్యలక్ష్మి, నేతలు వడ్లతాంగళ్ బాలాజీరెడ్డి, భరత్‌రెడ్డి, మల్లిఖార్జున్‌రెడ్డి, పెంచల్‌రెడ్డి పాల్గొన్నారు.



కృష్ణంపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం

టైలర్ల అభ్యున్నతికి సహకరిస్తా



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, చిత్రంలో అంజూరు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని టైలర్ల కుటుంబాల అభ్యున్నతికి సహకరిస్తానని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి టైలర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆదివారం పట్టణలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో టైలర్స్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని టైలర్లను తన కుటుంబసభ్యులుగా భావిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలుగా అంజూరు తారక శ్రీనివాస్ టైలర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగా ఉంటున్నారన్నారు. వారికి ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించేందుకు కృషి చేశారన్నారు. మహిళా టైలర్లు రావడం కూడా ఆనందంగా ఉందన్నారు. టైలర్ల పిల్లల విద్య, ఉద్యోగ, క్రీడల్లో అవకాశం కోసం తన వంతు కృషి చేస్తామన్నారు. టైలర్స్ కాలనీని మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అదే విధంగా టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒక కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ మా కుటుంబం నుంచే మా నాన్న గారు టైలర్ కావడం, మా అన్న టైలర్ కావడం దీంతో వారితో తనకు 18 ఏళ్లగా అనుబంధం ఏర్పడిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డికి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. చాంద్‌బాషా, సుబ్రహ్మణ్యం, ఆవుల శ్రీనివాసులు, లింగయ్య, రాము, మలిక్లార్జున, అశోక్, కోటి, చెంగయ్య, కృష్ణ, బాబు, బాలసుబ్రహ్మణ్యం, రమణ, నాగభూషణం, రాజా, సెల్వ, పవిత్ర, రేవతి, భార్గవి పాల్గొన్నారు.

మళ్లీ వైఎస్సార్‌సీపీకే పట్టం

– బియ్యపు శ్రీవాణిరెడ్డి



ఎల్లమంద్యంలో శ్రీవాణిరెడ్డి ప్రచారం

రేణిగుంట: గ్రామాల్లో ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి వస్తున్న అపూర్వ ఆదరణ చూస్తుంటే మళ్లీ వైఎస్సార్‌సీపీకే పట్టం కట్టేందుకు ఓటర్లు సిద్ధమయ్యారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లమంద్యం, పిల్లపాళెం తాతయ్యకాల్వ, కొత్తపాళెం, మర్రిగుంట, దళితవాడ, ఎల్లమ్మ కాలనీలలో ఆదివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా పార్టీ సీనియర్ నేత గంగయ్య ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ వెళ్లి నాలుగన్నరేళ్లలో తాము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లకు వివరించారు. కష్టకాలంలో పక్కరాష్ట్రాల్లో దాక్కున్నవారంతా ఇప్పుడు వచ్చి మోసపూరిత మాటలతో ప్రజలను మరోసారి మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మరోసారి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డిని, ఎంపీగా గురుమూర్తిని రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్యారాణి, సి.తిరుమలరెడ్డి, పార్టీ మండల అధ్య క్షుడు గంగారి రమేష్, జువ్వల దయాకర్‌రెడ్డి, సర్పంచ్ భువనావతి, ఎంపీటీసీ ధనంజయరెడ్డి, నీలవేణి, గుణశేఖర్, సునీల్‌కుమార్ ముదిరాజ్ పాల్గొన్నారు.

రేణిగుంటలో..

రేణిగుంట: గురవరాజుపల్లిలో వైఎస్సార్‌సీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని, ఎంపీగా డాక్టర్ మద్దిల గురుమూర్తిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ డి.షైనాజ్‌బీ, నేతలు దేవరపల్లి రహీం, రైతు సలహామండలి నియోజకవర్గ చైర్మన్ శంకర్‌రెడ్డి, అబ్దుల్లా, చినబాబు, సిద్దు, రహంతుల్లా, నాగూర్ సాహెబ్, మీరా సాహెబ్, సాయిబాబా, వార్డు సభ్యులు శీను, సురేష్, మస్తాన్, ఖాసీం, రఫి, ఇస్మాయిల్, షారుక్, చిన్నా, తాతయ్య, శివ ముదిరాజ్, ముస్తఫా, అల్లా ఉద్దీన్, అల్లాబాష, మునార్, నొద్దీన్ పాల్గొన్నారు. గురవరాజుపల్లి, గురవరాజుపల్లి ఎస్టీ కాలనీలో ప్రచారం చేశారు. మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, రిటైర్డ్ టీచర్ మునికృష్ణారెడ్డి, భక్తవత్సలం, ప్రసన్న, సుబ్బమ్మ, చెంగయ్య, చిన్నయ్య పాల్గొన్నారు.





గురవరాజుపల్లిలో ప్రచారం చేస్తున్న నేతలు, గురవరాజుపల్లి ఎస్టీ కాలనీలో..